# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

www.udyamakeratam.com



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై
లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



8.5.2025 గురువారం Thursday | సంపుటి (Volume): 1 | సంచిక (Issue) : 343 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329

Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




## మసూద్ అజార్‌కు దెబ్బ

దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

## అంతం కాదిది.. ఆరంభం మాత్రమే



అసలు సినిమా ముందుంది

ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

వ్యోమికా సింగ్.. సోఫియా ఖురేషి



# భారత్ ఆపరేషన్ సిందూర్




పాక్ గడ్డపై బాంబుల వర్షం

ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం

వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు



## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ



శ్రీనగర్: పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల వేళ పాక్‌ను భారత్ దెబ్బకొట్టింది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది.



## ఆపరేషన్ సిందూర్‌తో అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సీఎం రేవంత్

ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.

# 26మంది మావోయిస్టుల హతం



కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ వెల్లడి

**రాయపూర్, మే 7 :** తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## కృష్ణా నీటి అక్రమాలకు చెక్

03

- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

# ఉద్యమ కెరటం

www.udyamakeratam.com

నిజం..రక్షిత రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY




# భారత్ ఆపరేషన్ సిందూర్



## పాక్ గడ్డపై బాంబుల వర్షం

## ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

## కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం

## వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

**న్యూఢిల్లీ, మే 7:** భారత ఉద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదళం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి - పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.



# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

**హైదరాబాద్, మే 7 :** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

## అసలు సినిమా ముందుంది

## ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 7:** అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.



# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

## పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

## కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముని మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. టెర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# రాష్ట్రపతి ముర్ముతో మోడీ భేటీ

## నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకిహాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ఈ భేటీకి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు- వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది.

# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ అజార్‌కు దెబ్బ

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

## ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ



**హైదరాబాద్, మే 7 :** పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

# చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

**న్యూఢిల్లీ, మే 7:** జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానికి రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే





మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
www.udyamakeratam.com
UDYAMA KERATAM TELUGU DAILY
గురువారం
8 మే 2025


# కృష్ణా నీటి అక్రమాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్



**న్యూఢిల్లీ, మే 7:** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు. అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# ఆపరేషన్ సింధూరం విజయోత్సవాలు

## సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

**హుస్నాబాద్, మే 7 :** పాకిస్తాన్ పై భారత్ చేసిన 'ఆపరేషన్ సింధూరం' విజయం కావడంతో దేశమంతటా విజయోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడలో మంత్రి పొన్నం ప్రభాకర్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేసారు. భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ సంబరాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ.. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టిందని, భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతున్నట్లు- ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా.. పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు- ఆయన అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు- అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయని, హుస్నాబాద్ లో ప్రజలు కూడా సంబరాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటు-న్నారని, దేశ సమగ్రతకు పాటు-పడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైనికులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు మంత్రి పొన్నం.

# దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

## ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం

## విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమాన సర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది. ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమానాలు కూడా రద్దయ్యాయి.



# భారత సైనిక పాటవానికి సెల్యూట్

## ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కేసీఆర్

**హైదరాబాద్, మే 7:** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.



# మాక్ డ్రిల్ విజయవంతం

## సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం




**హైదరాబాద్, మే 7:** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.



# దేశంలో భయానక పరిస్థితులు లేవు

## ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు

## నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్, మే 7:** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మె-రుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

# మరణించిన ఉగ్రవాదులకు సైన్యం సెల్యూట్

## అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు

**లాహోర్, మే 7:** చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది. మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారు-స్తూనే ఉండే పాక్ దుర్బుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాకిస్తాన్ ఆర్మీ అధికారులు శవపేటికల ముందు తలలు వంచి నిలబడి ఉన్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



## సంపాదకీయం




# భారత్ గర్జన.. సింధూరం మెరిసింది

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ది చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మె–ొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్థరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# లంకాదహనంలాగా సైన్యం దాడులు

## ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టినట్లు పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# పాక్ రేంజర్ల కాల్పుల్లో 10మంది పౌరుల మృతి

## ఆర్మీ సెలవులను రద్దు చేసిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు. ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. బుధవారం కూడా పాక్ రేంజర్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పటినుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలను ప్రశంసిస్తున్నారు.



# ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

## ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి

## దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ

**న్యూఢిల్లీ,మే 7:** పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ–వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు– చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత

**చండీగఢ్,మే7(ఆర్ఎన్ఎ):** పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో డేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు– సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్ గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్థనలు చేసేందుకు బుధవారం ఉదయం పలవురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు– వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.



# పాక్‌పై ఆపరేషన్ సింధూర్

## • ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి 9 ఉగ్రవాద స్థావరాలను మిస్సైల్స్‌తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం.

# ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

**మాస్కో, మే 7:** ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ జైష్–ఎ–మొహమ్మద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు–కుని ముందుకు సాగుతోంది.

ఉద్యమ కెరటం
నిజం..రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com



# ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి



- కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ఆదివాసీ సాంస్కృతి, సంప్రదాయాలను తమ వరకే పరిమితం కాకుండా భావితరాలకు అందించాలని, వారు కూడా కళా రంగంలో రాణించాలని కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని శంభుగూడ గ్రామం లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ , ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం సంయుక్త ఆద్వర్యంలో ఆదివాసి కళల పరిరక్షణలో భాగంగా బుధవారం గుస్సాడి కార్యశాల ముగింపు ఉత్సవాల్లో కలెక్టర్, ఎస్పీ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను తమ కళలను కళాకారులు ఆకట్టుకునేలా ప్రదర్శించారని అన్నారు. గుస్సాడీ నృత్యానికి వన్నె తెచ్చిన కనకరాజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని, ఆయన బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని , సమ్మర్ క్యాంపులో పాల్గొనాలని తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విద్యార్థులను, వివిధ రంగాల కళాకారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ తిరుమల, ఇన్‌చార్జి తహసీల్దార్, ఎంపీడీవో కుంరం నాగరావ్ పటేల్, కాత్లె భీమ్రావు, మహాజాన్ కాత్లె భరత్, సార్ మేడి గంగారం, పటేల్, శంభు, మాజీ సర్పంచ్ మర్స్కోల తిరుపతి, బిర్ధ్ గోండు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో అర్హులకే లబ్ధి

అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఈజీఎస్ పనులు పరిశీలిన

**ఉద్యమ కెరటం, జైనూర్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన అభ్యర్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు లభించే కోరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల ప్రక్రియలో ఎటువంటి





జాప్యం జరగకుండా వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక నిరుద్యోగ యువతతో మాట్లాడి వారి ఆకాంక్షలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి స్వయం ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఈ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని మన్కు గూడ గ్రామ పంచాయతీలో తాగునీటి వనరులు, ఈజీఎస్ పనులను పరిశీలించి నీటి వనరుల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికి యావజ్జీవం



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** మూడేండ్ల క్రితం జైనథ్ మండలంలో వై ఆర్ కే కన్స్ట్రక్షన్ ప్రాంతంలో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.4 వేల చొప్పున జరిమానాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు విధించారని ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం విలేకరుల తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. 4 జనవరి 2022న బంగారిగూడ కు చెందిన షేక్ అస్లం, కోకాటి విజయ్ తమ మిత్రుడైన న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందిన ఇందూర్ గజానంద్ వ్యక్తి ని నమ్మించి, అతని బైక్‌దొంగతనం చేయాలని పథకం వేశారు. గజానంద్‌ను జైనథ్‌తీసుకెళ్లి, డబ్బులు కావాలని కత్తితో గొంతు కోసి హత్య చేశారు. ఎస్సై జగదీష్ గౌడ్ కేసు నమోదు చేసి, నిందితులను విచారించి, కోర్టులోచార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, పీపీ మేకల మధుకర్, రహీం సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఇద్దరికి పై శిక్షను విధించినట్టు ఎస్పీ తెలిపారు. కేసులో సాక్షులను విచారించి నేరం రుజువు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ఎస్పీ అభినందించారు.




# ఘనంగా వాసవి మాతా జయంతి

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చన, కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారిచే అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎలాంటి ఆటంకులు లేకుండా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వీ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్, పూర్వ అధ్యక్షురాలు మైలారపు అక్షయ, సభ్యులు లచ్చయ్య, సంతోష్, సత్యనారాయణ, రమేష్, హేమలత, సువర్ణ,విజయ, సునీత,ఇందిరమ్మ, విజయలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు వినాయక రావు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అసలు ఆదుకోవాలని ఉందా?

మరీ సివిల్ స్కోర్ నిబంధన ఎందుకు ..!

జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం



**ఉద్యమ కెరటం, గంభీరావు పేట :** రాజీవ్ యువవికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందజేయాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. బుధవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ, నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జై తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు



**ఉద్యమ కెరటం, తాండూర్:** సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలను సంస్థ అందుబాటులోకి తీసుకొస్తున్నదని బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి (పర్సనల్ మేనేజర్) రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియా ఆసుపత్రుల్లో వారంలో కొన్ని రోజులు ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారన్నారు. అందులో భాగంగానే బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి లో ప్రతి శుక్రవారం జనరల్ మెడిసిన్, ఆర్తోసర్జన్, సైక్రియటిస్ట్, ప్రతి మంగళవారం జనరల్ మెడిసిన్ , గైనకాలజిస్ట్ , డెర్మటాలజిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోవాలని ఆయన కోరారు.

# అందుగూడలో కార్డెన్‌సెర్చ్



**ఉద్యమ కెరటం, జైనూర్ :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగూడలో సీఐ రమేశ్, ఎస్సైలు రవికుమార్, లింగాపూర్ ఎస్సై అనిల్ కుమార్, కెరమెరి ఎస్సై మధుకర్, సివిల్ పోలీస్, టీజీఎస్పీ బృందం ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 60 ఇండ్లలో తనిఖీలు చేసి, 8 లీటర్ల అక్రమ ఐడీ మద్యం, 50 లీటర్ల జాగ్రి వాష్ బెల్లం నీరు ధ్వంసం చేశారు. సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాల యజమానులకు జరిమానా విధించారు. ఈ ఆపరేషన్ సందర్భంగా గ్రామ ప్రజలు మంచి సహకారం అందించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని పోలీసులు కోరారు.

# సాగు ఖర్చును తగ్గించుకోవాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంట సాగుచేసే క్రమంలో తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలని ఏఆర్ఎస్ అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామప్రసాద్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో నేరడిగొండ క్లస్టర్ పరదిలో గల రైతులకు పంటసాగు, రసాయన మందుల వాడకం, సాగు నీటిని వాడకం, పంట మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పట్ల శాస్త్రవేత్తలు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఎంఏఓ కృష్ణవేణి మాట్లాడుతూ ఎరవుల దుకాణాల ద్వారా విత్తనాలు, కానీ ఎరువులు కొన్నప్పుడు వాటి రసీదును భద్ర పర్చుకోవాలని సూచించారు. పంటలకు రసాయన ముందులు తగ్గించి సేంద్రియ ఎరువులపైన దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి గ్రామ పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, రైతులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు



**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గుత్పాల, ఏసుగూడ గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను ఏర్పాటు చేసి పశు వైద్యాధికారి సమక్షంలో సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. అనంతరం పశు పోషణ, పశువులకు సోకే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మండలంలో కొనసాగుతున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాల శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామసభ లేకుండా ఇండ్ల ఎంపిక



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ-సభ లేకుండా ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేశారని గ్రామస్తులు గురువారం బెజ్జూర్ ఎంపీడీవో ప్రవీణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇల్లు ఉన్న వారికే ఇండ్లను రాసినట్లుగా వారి పేర్కొన్నారు. కమిటీ సభ్యులు అనర్హులకు ఇల్లు ఇచ్చి, అర్హులకు మోసం చేశారని అన్నారు. గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయకుండా అర్హుల జాబితాను ప్రకటించడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఉన్నతాధికారులు సమగ్ర నివేదిక తీసుకొని పెద్ద సిద్ధపూరు గ్రామపంచాయతీలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల వివరాలు సేకరించి అర్హులకు ఇండ్లు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరితటి రవి, పెద్ద సిద్దాపూర్ ప్రజలు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** బెల్లంపల్లి సబ్‌స్టేషన్‌లో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ఏర్పాటు చేస్తున్నందున గురువారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని బెల్లంపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బి.రాజన్న, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎన్.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని దృష్టిలోఉంచుకొని పెద్దనపల్లి, కాల్టెక్స్, గాంధీనగర్, గంగారాంనగర్,రాంనగర్, హనుమాన్ బస్తి,అశోక్ నగర్, బూడిది గడ్డ బస్తీ,సుభాష్ నగర్,65 డీప్,శాంతి గని, రడగంబాలబస్తీ వాసులు సహకరించాలని వారు కోరారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY




# కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు



## ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ఆదిలాబాద్‌పట్టణంలోని తాటిగూడకు చెందిన రాహుల్ జందాడే, క్రాంతి నగర్ కు చెందిన సయ్యద్ రిజ్వాన్, మహాలక్ష్మి వాడ చెందిన తైవార్ ఖాన్ ను అరెస్టు చేసినట్టు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో కత్తులను పట్టుకొని ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా వీడియోలను పోస్ట్ చేసిన కారణంగా వీరిపై పలు సెక్షన్లు విధించినట్టు వివరించారు. సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, యువత కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా సోషల్ మీడియాలో పోస్టులకు పెట్టినా, రోడ్లపై పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించినా, అనధికారికంగా ఎలాంటి కార్యక్రమాలను కత్తులతో నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆశ్రమ విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్:** పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన బాబాపూర్, కల్వాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అనూష, లోకేష్‌ను బుధవారం కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సన్మానించారు. ప్రైవేటుకు దీటుగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడం చాలా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమాదేవి, ఆశ్రమ పాఠశాల అధికారులు ఉద్ధవ్, శకుంతల, ఖమర్ హుస్సేన్, చిరంజీవి, శ్రీనివాస్, గోపి, భారతి, రవీందర్, ఉపాధ్యాయులు ప్రీతి, అశోక్, సోమయ్య, కన్నయ్య, నాందేవ్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య


**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** మండలంలోని సూర్యంతండాకు చెందిన చవాన్ సాయినాథ్(28) ఆర్థిక ఇబ్బందులతో బొలెరో వాహనం ఫైనాన్స్‌చెల్లించలేక ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేయగా, బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య చవాన్ సురేఖ ఫిర్యాదు కేసు నమోదు చేసినట్టు ఎస్సై సాయికిరణ్ తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : కలెక్టర్



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులను ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల మండలాల నుండి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదివి అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. 10వ తరగతి ఫలితాలలో జైనూర్ మండలం రాసి మెట్ట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సెడ్మకి అపర్ణ 547 మార్కులు, మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్రం కాసుబాయి 534 మార్కులు, రాసి మెట్ట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్రం నిర్మల 534 మార్కులు, కెరమెరి మండలం హట్టి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి వైద్యనాథ్ 519 మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఏకాగ్రతతో కృషిచేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, క్రీడల అధికారి మీనారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ



## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మే-రకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 219 కేంద్రాలు ద్వారా 6 వేల 322 మంది రైతుల వద్ద నుండి 50 వేల 707 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని చెప్పారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

# కష్ట పడేవారికే పార్టీలో పదవులు

## టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకుడు తాహెర్ బిన్ హందన్




**ఉద్యమ కెరటం, నేరడిగొండ (బోథ్):** పార్టీ కోసం కష్టపడే నాయకులకే పదవులు వస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు, ఉర్దూ అకాడమీ చైర్మన్‌తాహెర్ బిన్ హందన్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ, మండల, బ్లాక్, పట్టణ, జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఏసీ ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం, ఇచ్చోడలోని అభినందన కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణతో కలిసి ఆయన ముఖఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ పదవుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, పార్టీ కోసం కష్టపడేవారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతీ పదవికి ఐదుగురు చొప్పున అప్లికేషన్లు స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం కులగణన చేసేలా కృషిచేసిన రాహుల్ గాంధీ, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జై భీం.. జై బాపు.. జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎంపీ సోయం బాపురావు, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి , ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ , ఏఐసిసి సభ్యులు నరేష్ జాదవ్ , మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, మల్లెపూల నరసయ్య ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,టౌన్ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, అధికార ప్రతినిధి పసుల చంటి, ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, బేల మండల అధ్యక్షులు, ఫైజులా ఖాన్, మాజీ ఎంపీపీ ఏ వన్, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

## ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాభివృద్ధికి తనవంతుగా పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన 38వ జాతీయ స్థాయి సీనియర్ నెట్ బాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన కీర్తన, దీప్తి ల తో పాటు ఎస్ జి ఎఫ్ నేషనల్ జూనియర్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన సాయి దీక్ష, అర్చన ,సంజన ను బుధవారం ఎమ్మెల్యే నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, డివైఎస్ఓ రమాదేవి, నాయకులు నీసార్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు అభినందనీయం

## ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం ఆమె నివాసంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల లో తొలి సారి ఇంగ్లిష్ మీడియం లో పదవ తరగతి పరీక్షలు రాసి మంచి ఉతీర్ణత శాతం సాధించినదుకు ఉపాధ్యాయులు పని తిరుని కొనియాడారు. ఉపాధ్యాయులు కృషి తో ఫలితాలు సాధించారాని విద్యార్థులకు భవిష్యత్ లో ఉన్నత చదువుకు ఎటువంటి సహాయం కావాలన్నా వారికీ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి, పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, జీసీడీవో కొట్నాక్ శకుంతల, ఏటీడీవోలు చిరంజీవి, ఖమర్ హుసేన్, శ్రీనివాస్, హెచ్ఎంలు ఆత్రం పార్వతి, అనితా భూక్యా గోపి, మాడుగుల నారాయణ మూర్తి, అశోక్, నాందేవి, ఎస్సీఆర్పీలు కూడ్మేత అనంత్, రాథోడ్ రవీందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** భూ భారతి నూతన ఆర్ఓ ఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆన్నారు. జిల్లాలోని భోరజ్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాగా ఈ నెల 5 వ తేది నుండి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం బాలాపూర్ లో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యు సదస్సులను సందర్శించి పరిశీలించారు. అనంతరం భోరజ్ మండలంలో గణేష్ పూర్ శివారులోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు వేగంగా ఉచిత సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. స్వయంగా లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి క్షుణ్ణంగా దరఖాస్తులను, చెక్ లిస్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా భోరజ్ మండలం గణేష్ పూర్ శివారులో ఉన్న సర్వే నెం.1 లో గల కాస్తూ, సాదాబైనమ లో పట్టా కొరకు వచ్చిన దరఖాస్తులను, స్థలాన్ని పరిశీలించి, తహసీల్దార్ కు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్ , తహసీల్దార్ రాజ్ మోహన్, రఘునాథ్ రావ్, ఏఈ, డీటీ, తదితరులు ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్‌చెక్కు పంపిణీ

**ఉద్యమ కెరటం, తాండూర్:** లబ్ధిదారురాలు ధనలక్ష్మికి రూ. 16వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పట్టేం విష్ణుకళ్యాణ్, నాయకులు శంకర్ గౌడ్,ఆకుల వెంకటేష్, షేక్ అయూబ్, సింగరావ్ రఘు, కోరాళ్ల శంకర్, రాజేశం, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
గురువారం
8 మే 2025


# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



- అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ :** జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేతిపంపులు చెడిపోయినట్లయితే అదే రోజున మరమ్మతులు చేపట్టి ప్రజలకు నీటిని అందించాలని తెలిపారు. బోరు బావులు, పైపు లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, గ్రామాలలో త్రాగునీటి వనరులను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, ఆ ప్రాంతాలలో నీటి టాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట వ్యవసాయ బావులు, పంపు చెట్ల నుండి నీటిని నమోనాలను సేకరించి త్రాగేందుకు ఉపయోగపడతాయో పరిశీలించాలని, అవసరమైన నిధులను మంజూరు చేయడానికి, గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసిన గ్రామాల వివరాల నివేదిక అందించాలని, గిరి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని, మండలంలోని 28 గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై దినపత్రికలలో వచ్చే కథనాలపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా రూపొందించాలని, అర్హుల పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని, అనర్హుల పేర్లు ఉన్నట్లయితే సంబంధిత కార్యదర్శి, పరిశీలన చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిఖీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు, తొమ్మిది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైర్గాంలో తాగునీటికి ఇబ్బంది లేదు

కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** జిల్లాలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా నిరంతరం తాగునీటిని అందించడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం ఖైర్ గాం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు లేనప్పటికీ గ్రామంలో 2 ప్రభుత్వ త్రాగునీటి బావులు, 2 చేతిపంపులతో పాటు ప్రతి నివాసానికి వ్యక్తిగత బావులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో నల్ల కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందని, నల్ల కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని నిరంతరం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సహజనీటి వనరులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేదని తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలో సైతం ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1 వేయి 138 హ్యాబిటేషన్లకు గాను 40-50 మినహా అన్ని ప్రాంతాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఆ ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## త్వరలోనే గ్రంథాలయాల సమస్యల పరిష్కారం: ఎమ్మెల్సీ

**ఉద్యమ కెరటం,కాగజ్ నగర్ :** జిల్లాలో త్వరలోనే గ్రంథాలయాల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ దండే విఠల్‌హామీ ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్సీని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన అన్నయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కొమురంభీం జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్వరలోనే గ్రంథాలయాలు లేని మండల కేంద్రాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. సిర్పూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ మాజీ చైర్మన్ సిడం గణపతి, మాజీ ఎంపీపీ ఈర్ల సత్యం, దహెగాం మాజీ జడ్పీటీసీ రామారావు, మాజీ ఎంపీటీసీ సోహెల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని అంకుసాపూర్‌లోని గొల్ల గూడకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. వీరికి భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు కండవా కప్పి భాజపా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చూపు భాజపా వైపు ఉందని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, భాజపా మండల అధ్యక్షులు సుంకరి పెంటన్న, నాయకులు వైద్య వెంకన్న, మాతురి జయరాజ్, రాథోడ్ వినోద్, ప్రసాద్ గౌడ్, మేరుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టర్ జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయం భవన సముదాయంలో జిల్లా క్రీడా యోజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్ తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు ఆనందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే లో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్ ఫుట్బాల్ వాలీబాల్ కరాటే శిక్షకులు వనిత పున్నం చెందు రవి తదితరులు పాల్గొన్నారు.

## 4 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

నలుగురిపై కేసు నమోదు

పట్టుబడ్డ వాహనానికి పోలీస్‌స్టిక్కర్!



**ఉద్యమ కెరటం, పెంచికల్‌పేట్:** పెంచికల్‌పేట్ మండలంలో 4 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని, నలుగురిపై కేసు నమోదు చేశారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ వివరాల ప్రకారం.. పెంచికల్‌పేట్ మండల శివారులో నకిలీ బీటీ పత్తి విత్తనాలు వివిధ జిల్లాల నుంచి తెచ్చి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న పక్కా సమాచారం మేరకు పెంచికల్ పేట్‌శివారులోని బ్రిడ్జ్ వద్ద దాడులు చేసి, రెండు వాహనాల్లో నలుగురు వ్యక్తులు నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఏ1గా బెల్లంపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఊష సుబ్బారావు, ఏ2గా కర్నూల్‌జిల్లా ఆత్మకూరుకు చెందిన కేశవరత్నం, ఏ3గా భీమినీ మండలం దుబ్బగూడెంకు చెందిన రాచకొండ నగేష్, ఏ4గా సోమగూడెంకు చెందిన ఇనుముల రవిగా గుర్తించారు. పట్టుకున్న విత్తనాల విలువ రూ. 12లక్షలు ఉంటుందని రాణాప్రతాప్ తెలిపారు. విత్తనాలు తరలిస్తున్న బ్రిజా కారు(టీఎస్ 11ఈఎల్8929), ఎర్టిగా కారు(టీఎస్ 08యూఎం0746)ను సీజ్ చేసి పెంచికల్‌పేట్ ఠాణాలో అప్పగించినట్లు సీఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై వెంకటేష్, కానిస్టేబుళ్లు మధు, రమేష్ మహమూద్, స్పెషల్ పార్టీ సిబ్బంది హోమ్ గార్డ్ శేఖర్ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో వాసవీమాతా జయంతి

అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** వాసవి కనక పరమేశ్వరి జయంతి వేడుకలను ఆలయ కమిటీ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి ఆలయంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శేఖర్ శర్మ, నరేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు నిర్వహించారు. వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా అమ్మవారి ఉత్సాహ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉయ్యాల సేవ అనంతరం భక్తులకు మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రావుల శంకర్, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి మురళి, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్ కృష్ణమూర్తి, కిషోర్, ఆర్యవైశ్యులు గంధం శ్రీనివాస్, చిలివేరి వెంకటేశ్వర్, గుండా ప్రమోద్, దిలీప్, సతీష్, ఎక్కిరాల శ్రీనివాస్, పిన్న వివేక్ తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ స్టిక్కర్ వాహనంతో అక్రమ దందా

అక్రమార్కులు తమ వాహనాలకు పోలీస్‌స్టిక్కర్‌పెట్టుకొని దందాలు కొనసాగిస్తున్నారు. బుధవారం నకిలీ విత్తనాలు తరలిస్తున్న వాహనాల్లో బ్రిజా కారుపై పోలీస్‌స్టిక్కర్‌ఉండటాన్ని చూసి మొదట పోలీసులే నిర్ఘాంతపోయారు. వాహనాలకు పోలీస్‌స్టిక్కర్‌పెడితే ఎవరూ ఆపరనే ధీమాతో ఇలా చేస్తున్నట్టు తెలుస్తున్నది. పోలీసు స్టిక్కర్‌ను దుర్వినియోగం చేయడం చట్టవిరుద్ధమని, ముఖ్యంగా తప్పుడు ప్రాతినిధ్యం లేదా అనుకరణకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు దారి తీయవచ్చని న్యాయ విశ్లేషకులు చెబుతున్నారు. పోలీసు స్టిక్కర్‌ను ప్రదర్శించే అధికారం ఉన్న వ్యక్తులు మాత్రమే దానిని ఉపయోగించాలని, ఇతరులు ఉపయోగిస్తే అది చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుందని పేర్కొంటున్నారు. పోలీస్‌స్టిక్కర్‌తో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పలువురు పేర్కొంటున్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY





# గుజరాత్ టైటాన్స్ చరిత్ర

## ముంబై ఇండియన్స్‌పై గుజరాత్ మరోసారి ఆధిపత్యం

**ముంబై :** ముంబై ఇండియన్స్ విజయాల పరంపరకు గుజరాత్ టైటాన్స్ ఎట్టకేలకు బ్రేక్ వేసింది. వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచిన తర్వాత, ముంబై ఇండియన్స్ వాంఖడేలో గుజరాత్ టైటాన్స్‌ను సవాలు చేసింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కొంది. మంగళవారం జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 లో భాగంగా 56వ మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్‌ను 20 ఓవర్లలో కేవలం 155 పరుగులకే పరిమితం చేశాడు. వర్ష ప్రభావితంతో చివరి వరకు హెచ్చు తగ్గులు ఉన్నాయి. అయితే, చివరికి వర్షం కారణంగా ఓవర్లు కుదించారు. గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరం. చివరకు ఈ టార్గెట్ ఛేదించి గుజరాత్ విజయం సాధించింది.వాంఖడేలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ టైటాన్స్ (MI vs GT) కు మంచి ఆరంభం అవసరం. కానీ, ట్రెంట్ బౌల్ట్ తన మొదటి ఓవర్ రెండో బంతికే 5 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. మొదటి వికెట్ 6 పరుగుల వద్ద పడిపోయిన తర్వాత, కెప్టెన్ గిల్, బట్లర్ ప్రారంభంలో తెలివిగా బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే, గిల్–బట్లర్ జంట రెండో వికెట్‌కు 63 బంతుల్లో 72 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ బట్లర్ 27 బంతుల్లో 37 పరుగులు చేసిన తర్వాత అశ్విని కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కానీ, కెప్టెన్ గిల్ ఒక చివరన నిలిచాడు. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కెప్టెన్ గిల్ 43 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు చేశాడు. చివరికి జెరాల్డ్ కోట్జీ 6 బంతుల్లో 12 పరుగులు చేసి ఉత్కంఠభరితమైన విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చేసిన తప్పుకు మొత్తం జట్టు పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. నిజానికి, వర్షం కారణంగా దెబ్బతిన్న ఈ మ్యాచ్‌లో గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్‌లో 15 పరుగులు అవసరం. కానీ, కెప్టెన్ హార్దిక్ స్లో ఓవర్ రేట్ కారణంగా, జట్టు చివరికి 30 గజాల సర్కిల్‌లో అదనపు ఫీల్డర్‌ను ఉంచాల్సి వచ్చింది. దాని కారణంగా జట్టు మ్యాచ్‌లో ఓడిపోయింది. అదే సమయంలో, హార్దిక్ చివరి బంతికి రనౌట్ అయ్యే గొప్ప అవకాశం కూడా వచ్చింది. కానీ, అతను బంతిని స్టంప్స్‌పై కొట్టడంలో విఫలమయ్యాడు. హార్దిక్ బంతిని స్టంప్స్‌పై కొట్టి ఉంటే, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లి ఉండేది. ఆ తర్వాత ఫలితం ముంబైకి అనుకూలంగా ఉండేది ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు వచ్చిన ముంబై ఇండియన్స్ (MI vs GT), తమ ఓపెనర్ల నుంచి అద్భుతమైన ఆరంభాన్ని ఆశించింది. కానీ, మొదటి ఓవర్ రెండవ బంతికే, మహ్మద్ సిరాజ్ 2 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ర్యాన్ రికెల్టన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఆ తర్వాత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 8 బంతుల్లో 7 పరుగులు చేసి ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత, ముంబైకి సూర్యకుమార్ యాదవ్, విల్ జాక్స్ కలిసి సాధించిన భారీ భాగస్వామ్యం చాలా అవసరం. వీరిద్దరూ మూడో వికెట్‌కు 43 బంతుల్లో 71 పరుగులు జోడించారు.ఒక దశలో, ఇద్దరు బ్యాట్స్‌మెన్ ముంబై (MI vs GT)ని మ్యాచ్‌లో తిరిగి తీసుకువచ్చారు. కానీ, సూర్యకుమార్ యాదవ్ (35) అవుట్ అయిన తర్వాత, విల్ జాక్స్ (53) కూడా ఆ తర్వాతి ఓవర్‌లోనే ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోవడంతో ముంబై మిడిల్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది. 3 వికెట్లకు 97 పరుగులు చేసిన ముంబై ఒక దశలో 7 వికెట్లకు 123 పరుగులు చేసింది. కానీ, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ ఎనిమిదో వికెట్‌కు 20 బంతుల్లో విలువైన 27 పరుగులు జోడించి ముంబైను 20 ఓవర్లలో 150 మార్కును దాటడంలో సహాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో బాష్ 22 బంతుల్లో 27 పరుగులు జోడించాడు.

# యుద్ధం వద్దు!

## పాక్ క్రికెటర్ల వేడుకోలు




పహల్గామ్ దాడికి భారతదేశం దీటుగా స్పందించింది. భారత వైమానిక దళం పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇందుకు 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టింది. ఈ క్రమంలో భారత క్రికెటర్లు ఈ ప్రతీకార చర్యతో సంతోషంగా ఉన్నారు. మరోవైపు, పాకిస్తాన్ ఆటగాళ్లు మాత్రం కాపాడాలంటూ వేడుకుంటున్నారు. భారతదేశం, పాకిస్తాన్ నుంచి కొంతమంది ఆటగాళ్లు ఈ పరిస్థితిపై ఇన్‌స్టా కథనాల ద్వారా వెల్లడించారు.పీఓకేలో వైమానిక దాడి తర్వాత, గౌతమ్ గంభీర్, వరుణ్ చక్రవర్తి, సురేష్ రైనా వంటి క్రికెట్ స్టార్లు భారత వైమానిక దళం విజయం పట్ల సంతోషంగా ఉన్నారు. 'ఆపరేషన్ సింధూర్' అని ఇన్‌స్టా స్టోరీలో పంచుకున్నారు. కానీ, పాకిస్తాన్ క్రికెటర్ల పరిస్థితి భారతీయులలా లేదు. వాళ్ల ఇన్‌స్టా స్టోరీ చూస్తుంటే, యుద్ధం అనే పేరు వింటేనే భయపడుతున్నట్లు అనిపిస్తుంది. పాకిస్తాన్ ఆల్ రౌండర్ హసన్ అలీ తన ఇన్‌స్టా స్టోరీలో – యుద్ధం పరిష్కారం కాదు, శాంతియే పరిష్కారం అంటూ రాసుకొచ్చాడు. మేం శాంతిని కోరుకుంటున్నాం, యుద్ధం కాదంటూ తేల్చేశాడు.పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ భార్య కోమల్ ఖాన్ కూడా ఒక ఇన్‌స్టాగ్రామ్ కథనాన్ని పోస్ట్ చేసి, యుద్ధం అమాయక పౌరుల ప్రాణాలను తీయడం ద్వారా ఏమి సాధిస్తుంది అంటూ రాసుకొచ్చింది. ఓ అల్లాహ్, పాకిస్తాన్‌ను, మనందరినీ, మన సైనికులను రక్షించు' అంటూ రాసుకొచ్చింది.మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఉమర్ అక్మల్ తన ఇన్‌స్టా స్టోరీలో పాకిస్తాన్, పాకిస్తాన్ సైన్యం జిందాబాద్ నినాదాలు చేశాడు.భారత ప్రతీకార ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరిగాయి. కానీ, పాకిస్తాన్ మొత్తం భయంతో వణికిపోతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ఈ ప్రతీకారం తీర్చుకుంది. ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 28 మంది పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని చంపారు. ఆ సంఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహం చెలరేగింది. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సింధూర్‌కు ప్లాన్ చేసి, సక్సెస్ అయింది.

# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?



కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే.భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి, విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.

# 'ఆపరేషన్ సిందూర్' ఐపీఎల్‌పై చూపనుందా?







2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లు, కళ్లు చెదిరే సిక్స్‌లతో ఆటగాళు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే 56 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 18 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్ షెడ్యూల్‌పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్– పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో? అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది.దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్' ఇంపాక్ట్ ఐపీఎల్?పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. 'ఐపీఎల్ షెడ్యూల్?పై 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం లేదు. భారత్?లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది' అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది. దీనిపై క్రికెటర్లు కూడా స్పందించారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY






# అమీర్‌ఖాన్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమీర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని అమీర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.






# ఓటీటీలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్


'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైంది సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.



# వినోదాత్మక చిత్రం సింగిల్

## నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా మ-ుస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర తీస్తాం: మహా సీఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



# తెలుగు వెబ్ సిరీస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సిరీస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సిరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సిరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సిరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సిరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.